# ఓడరేవుల నిర్మాణం పేరుతో

# మరో సంతర్పణ

## మచిలీపట్నం వద్ద మైటాస్‌కు 6262 ఎకరాలు ❒ రస్-అల్-ఖైమాకు పది వేల ఎకరాలు?

## గంగవరం సంస్థకు ఇంకో 3000! ❒ కృష్ణపట్నం సంస్థకు కూడా

హైదరాబాద్ - న్యూస్‌టుడే

రాష్ట్రంలో మరో భూసంతర్పణకు తెరలేచింది. ఓడరేవుల నిర్మాణం తలపెట్టిన ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వం వేల ఎకరాల భూములను అప్పగించనుంది. ఈ పేరుతో ఇప్పటికే 8000 ఎకరాల భూమిని ఆయా సంస్థలకు కట్టబెట్టింది. వీటి విలువ రూ.1250 కోట్లు ఉండొచ్చని అంచనా. ఇప్పుడు మరో 19,262 ఎకరాల భూమిని కట్టబెట్టడానికి సర్కారు రంగం సిద్ధం చేస్తోంది. ఈ భూముల ఖరీదు ఎంతలేదన్నా రూ.1137 కోట్లు ఉంటుందని చెబుతున్నారు. తాజా సంతర్పణలో భాగంగా మచిలీపట్నం వద్ద గిలకలదిండిలో ఓడరేవు నిర్మాణం కోసం మైటాస్ కన్సార్టియంకు 6262 ఎకరాలను అతి తక్కువకు లీజుకు ఇవ్వాలని గురువారం నిర్ణయించింది. ఇంకోవైపు గంగవరం పోర్టు సంస్థ మరో మూడువేల ఎకరాలు అడుగుతోంది. కృష్ణపట్నం పోర్టు కంపెనీ లిమిటెడ్‌కూ అదనపు భూములిచ్చే అవకాశాలున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఓడరేవు ఆధారిత ప్రత్యేక ఆర్థిక మండళ్లు ఏర్పడితే సదరు సంస్థల పంటపండినట్లే!

మచిలీపట్నం రేవును మైటాస్ నిర్మిస్తోంది. మొదట ఈ పోర్టును మచిలీపట్నానికి కొద్దిదూరంలోని గోగిలేరులో నిర్మించాలని భావించారు. దీనిపై కృష్ణా జిల్లాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవడంతో ప్రభుత్వం వెనక్కితగ్గి గిలకలదిండిలో నిర్మించాలని నిర్ణయించింది. ఇక్కడ సముద్రపు లోతు తక్కువగా ఉంది కాబట్టి లోతు చేయడానికయ్యే రూ.1250 కోట్లకు తోడు రూ.350 కోట్లు అదనంగా ఇవ్వాలని మైటాస్ కోరింది. ఎంత ఇవ్వాలో నిర్ధారించే బాధ్యతను వ్యాప్కోస్‌కు ప్రభుత్వం అప్పగించింది. రూ.350 కోట్లూ ఇవ్వాలని వ్యాప్కోస్ ప్రాథమిక నివేదిక ఇచ్చింది. ఈ అదనపు నిధులతోపాటు మైటాస్‌కు అక్కడ 6262 ఎకరాల భూమిని 30 ఏళ్ల లీజుకిచ్చేందుకు మంత్రివర్గం గురువారం ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇక్కడ ఎకరా విలువ రూ.3 లక్షలు. లీజుకిచ్చిన భూమి మొత్తం విలువ సుమారు 187 కోట్లు. లీజు ధరను మాత్రం అతితక్కువకు నిర్ణయించారు. మొదటి సంవత్సరం మార్కెట్ రేటు మొత్తంపై రెండు శాతం వసూలు చేస్తారు. అంటే రూ.6 వేలను లీజు కింద చెల్లిస్తే సరిపోతుందన్న మాట. రెండో ఏడాదిలో ఈ ఆరు వేలపై 8.5 శాతం చొప్పున అదనంగా లీజు కింద (రూ.6,510)తీసుకుంటారు. ఇలా ఏటా లీజు ధరపై కొంత శాతం పెంచుతూ 30 ఏళ్లపాటు వసూలు చేస్తారు. లీజును మరో ఇరవై ఏళ్ల పెంచడానికి కూడా అవకాశం ఉంది. ఇప్పటికే రేవుకు సమీపంలోని ప్రైవేటు భూముల ధర ఎకరాకు రూ.5 లక్షల వరకు పెరిగింది. పనులు ప్రారంభమైతే మైటాస్‌కు ఇచ్చిన భూముల ధరలు కూడా మరింత పెరిగే (మిగతా 2లో)



గిలకలదిండిలోని ఫిషింగ్ హార్బర్